క్లుప్తంగా

సీసీ రోడ్డుకు భూమిపూజ

ములకలపల్లి: మండల పరిధిలోని పూసుగూడెంలో సీసీ రోడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సౌజన్యంతో రూ.10 లక్షల ఉపాధి హామీ నిధులతో రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. జీపీ కార్యదర్శి సంజీవ్, ఏఎంసీ డైరెక్టర్ తులసీరాం, కాంగ్రెస్ నాయకులు భూక్యా పత్తీలాల్, అమర్ సింగ్, పర్సిక ప్రసాద్, బత్తుల రాము, వెంకట్రావు, ఏడుకొండలు పాల్గొన్నారు.

సాగునీటికి వినతి

బూర్గంపాడు: మండలంలోని దోమలవాగు ప్రాంతలో యాసంగి పంటలకు సాగునీరు అందించాలని అక్కడి రైతులు శనివారం ఎమ్మెల్యేకు పాయం వెంకటేశ్వరులకు వినతిపత్రం అందించారు. సుమారు 500 ఎకరాలలో పంటలకు సాగునీరు అందక ఇబ్బందికరంగా ఉందని రైతులు ఎమ్మెల్యేకి వివరించారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే.. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి రెండుమూడు రోజులలో సాగునీరు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సోమవారం క్షేత్రస్థాయిలో కాలువలను పరిశీలించి నీటి విడుదలకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రైతులకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బాదం రమేష్‌రెడ్డి, ఇంగువ రమేష్, రహీంఖాన్, బిజ్జం వెంకటేశ్వరరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వాటర్ స్ప్రేయింగ్ చేయాలి

మణుగూరురూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని లోడింగ్, అన్‌లోడింగ్ పాయింట్ల వద్ద వాటర్ స్ప్రేయింగ్ చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వేసవి ఎండలు ప్రారంభమైన నేపథ్యంలో దుమ్ము, ధూళి విపరీతంగా పెరిగే అవకాశం ఉందన్నారు. పీకేఓసీ-2, కొండాపురం పట్టాలు కట్టే ప్రాంతాల్లో లోడింగ్, అన్‌లోడింగ్ కార్మికులు 24గంటల పాటు పని చేస్తుంటారని, దుమ్ము, ధూళితో అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడు జక్కుల రాజబాబు, బొగ్గుముఠా అధ్యక్షుడు శ్రీకాకుళం వీరమల్లు, ఎస్‌డి.ఉమర్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

అశ్వారావుపేటరూరల్: సీపీఐ అశ్వారావుపేట రైతు సంఘం నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు ఎస్‌డీ సలీం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలో సంఘం గౌవర అధ్యక్షుడిగా గన్నిన రామకృష్ణ, అధ్యక్షుడిగా కలపాల అంజి, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌డి.జైనలావుద్దీన్, ఉపాధ్యక్షులుగా నూకవరపు వెంకట రమణ, అల్లాడి రామకృష్ణ, సహాయ కార్యదర్శిగా మూతినేని సుబ్రహ్మణ్యం ఎన్నికైయ్యారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్ని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కేక్ కట్ చేసి పంచారు. నాయకులు ముత్యాల విశ్వనాథం, చంద్ర నరేంద్ర కుమార్, విజయలక్ష్మి, నరాటి రమేష్, ఎన్.విజయకాంత్, ఎస్‌డి.జాకీర్ పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం



పూజారులకు నూతన వస్త్రాలు సమర్పిస్తున్న భక్తులు

ములకలపల్లి: ములకలపల్లిలోని శ్రీభక్త అభయాంజనేయ స్వామి ఆలయ 23 వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పూజార్లు ముకుందల సత్యనారాయణ శాస్త్రి, విస్సావజ్జుల సరేశ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు శనగపాటి శ్రీలత రవి, పువ్వాల మంజుల శ్రీనివాసరావు దంపతులు పీటలపై కూర్చొని గణపతి పూజ నిర్వహించారు. ఆలయ మహిళా కమిటీ బృందం పుల్లూరి జయశ్రీ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. మూలగుండ్ల శకుంతల జగన్ దంపతులు పూజార్లకు నూతన వస్త్రాలు అందజేశారు. ఆలయకమిటీ వారు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. బిక్కుమళ్ల వేణు, పద్దం బుజ్జి, సుధాకర్, అత్యం రాంబాబు, కొదుమూరి నాగయ్య, వెంకన్న, ఓబులశెట్టి ప్రభాకర్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

కరకగూడెం: మండలం పరిధిలోని సీలాద్రిపేట వలస ఆదివాసీ గ్రామానికి చెందిన సోడి మాసయ్య (35) అనే వ్యక్తి గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ శనివారం అతని ఇంటి వద్ద మృతి చెందాడు. గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో కరకగూడెం ఎస్ఐ రాజేందర్ ఘటన స్థలం వద్దకు చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. మృతుడి బాబాయ్ సోడి మడకం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ మృత దేహాన్ని శవ పరీక్ష నిమిత్తం మణుగూరులోని మార్చురీకి తరలించారు.

ఘనంగా మహిళా దినోత్సవం

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, వైద్యశాలలు, పలు పార్టీలు, సంఘాల కార్యాలయాల్లో వేడుకలను నిర్వహించారు. మహిళలను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సమావేశాలు నిర్వహించి మహిళల ప్రాముఖ్యతను వివరించడంతో పాటు ప్రపంచంలో పలువురు మహిళల వీరత్వాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రతి మహిళా అన్ని రంగాల్లో రాణించేందుకు పట్టుదలతో ముందుకు సాగాలంటూ ఈ సందర్భంగా వక్తలు పిలుపునిచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్



భద్రాచలంఅర్బన్: మహిళా పోలీస్ సిబ్బందిని సన్మానించిన అసిస్టెంట్ ఎస్పీ విక్రాంత్ కుమార్



దమ్మపేట: జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ భవానీని సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు



అశ్వారావుపేటరూరల్: క్యాంప్ ఆఫీస్‌లో మహిళలతో కేక్ కట్ చేయిస్తున్న ఎమ్మెల్యే జారే



మణుగూరుటౌన్: మహిళా విజేతలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాచలంఅర్బన్: ఆర్టీసీ డిపో సీఐ గౌతమిని సన్మానిస్తున్న మేనేజర్ తిరుపతి, సిబ్బంది



అన్నపురెడ్డిపల్లి: ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న వైద్య బృందం



మణుగూరుటౌన్: సింగరేణి ఆధ్వర్యంలో సన్మానిస్తున్న దృశ్యం



చర్ల: మహిళా దినోత్సవంలో పాల్గొన్న మహిళా ఉద్యోగులు, కార్మికులు



బూర్గంపాడు: సారపాక బ్రిలియంట్ స్కూల్‌లో మహిళా దినోత్సవం..

ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన



ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరుటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు లంకమల్లారంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులు పూనం కృష్ణ, పాయం అద్దెమ్మ, పాయం అలివేలుల సొంత స్థలాల్లో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేశారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని భరోసానిచ్చారు.

పంచాయతీ భవనం ప్రారంభం

విప్పలసింగారం పంచాయతీకి చెందిన గ్రామ పంచాయతీ కార్యాలయం రూ.20లక్షల వ్యయంతో నిర్మించగా.. శనివారం ఎమ్మెల్యే పాయం, ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ రాఘవరెడ్డి, స్థానిక నాయకులు గోరంట్ల కనకయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు తరుణ్‌రెడ్డి, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, కూచిపూడిబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

అశ్వాపురం: మండలంలోని మొండికుంటలో నిర్మించిన శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు ఐదు రోజులుగా కొనసాగుతున్నాయి. శనివారం యాగశాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఆయనను పూజారులు, కమిటీ బాధ్యులు సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయాన్ని అద్భుతంగా నిర్మించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ మర్రి మల్లారెడ్డి, ఎస్ఆర్ఐ కందిమళ్ల సత్యనారాయణరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు ప్రతిష్ఠాపన..

మొండికుంటలో నిర్మించిన రామాలయంలో సీతారామచంద్రస్వామి విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఆదివారం జరగనుంది. కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాటు పూర్తిచేయగా.. సుమారు 10 వేల మందికి అన్నదానం ఏర్పాటు చేయనున్నారు. ఆలయ నిర్మాణానికి రూ.25లక్షల విరాళం అందజేసిన కందిమళ్ల సత్యనారాయణరెడ్డి వారం రోజులుగా ఉత్సవాల ఏర్పాట్లలో పాలుపంచుకుంటున్నారు.



యాగశాల వద్ద పూజల్లో ఎమ్మెల్యే పాయం, గ్రామస్తులు

దుండగులను కఠినంగా శిక్షించాలి

భద్రాచలంఅర్బన్: జగిత్యాలలో శివరాత్రి పండుగ రోజున విధులు నిర్వహించి ఇంటికి వెళ్తున్న ఆశా వర్కర్‌పై అత్యాచారం చేసి, దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కమిటీ సభ్యులు శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి, నిరసన చేపట్టారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎం బి.నర్సారెడ్డి, గ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జిలకర పద్మలు మాట్లాడుతూ.. రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ నాయకులు లలిత, రమాదేవి, శివమ్మ, పాప, మమత తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు: జగిత్యాల జిల్లా రాయికల్‌లో దళిత ఆశావర్కర్‌పై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని సీఐటీయూ మండల కార్యదర్శి పాండవుల రామనాథం డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో బూర్గంపాడులో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో మహిళలపై లైంగిక దాడులు ఎక్కువవుతున్నాయని, పాలకుల వైఫల్యాల వలనే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సారెడ్డి దామోదర్‌రెడ్డి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



భద్రాచలంఅర్బన్: ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు



బూర్గంపాడులో నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నాయకులు

వాహన తనిఖీలు

దుమ్ముగూడెం: మండలంలోని నడికుడి గ్రామంలోని మహంకాళి చాముండేశ్వరీ ఆలయం దగ్గర భద్రాచలం ఎంవీఐ సంగెం వెంకటపుల్లయ్య శనివారం సాయంత్రం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సరైన వాహన ధ్రువీకరణ పత్రాలు లేని, ఓవర్ లోడ్‌తో వెళ్తున్న 4 వాహనాలను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాహనాలకు సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా, పరిమితికి మించి ప్రజలను ఎక్కిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు రాయల వర్ధంతి సభ

ములకలపల్లి: నేడు (ఆదివారం) ఖమ్మంలో నిర్వహించనున్న రాయల సుభాష్ చంద్రబోస్ 9వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) జిల్లా నాయకురాలు కల్లూరి పద్మ కోరారు. మండల పరిధిలోని ముత్యాలంపాడు గ్రామంలో శనివారం సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అన్నివర్గాల ప్రజలు సభకు భారీగా తరలి రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈసం సాలమ్మ, వెంకటమ్మ, మడకం నాగమ్మ, తాటి లక్ష్మి, ఊకే లక్ష్మి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

భద్రాచలంఅర్బన్: భద్రాచలం ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్‌కు చెందిన శరత్ మ్యాక్స్ విజన్ కంటి ఆస్పత్రి వైద్యులచేత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆ శాఖ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వర రావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. హెల్త్ కార్డుపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు మాత్రమే ఈ అవకాశం అని ఆయన తెలిపారు. వైద్య శిబిరంలో ఎవరికైనా కంటి సమస్య ఉన్నట్లుగా గుర్తిస్తే ఆస్పత్రి వాహనంలోనే వరంగల్‌కు తీసుకుని వెళ్లి ఉచితంగా ఆపరేషన్లు చేసి, వారికి ఉచితంగా మందులతో పాటు భోజన సదుపాయం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.

సమాన వేతనం ఇవ్వాలి

ములకలపల్లి: మహిళలకు అన్ని రంగాల్లోనూ పురుషులతో సమాన వేతనం చెల్లించాలని ఐద్వా మండల అధ్యక్షురాలు మేకల అనసూర్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సీపీఎం కార్యాయంలో, సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలో పాల్గొన్న ఆమె మాట్లాడారు. మహిళా సాధికారతతోనే సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని అన్నారు. సంఘ మండల కన్వీనర్ నిమ్మల మధు, దుబ్బా ధనలక్ష్మి, బుగ్గా వెంకట నర్సమ్మ, ముదిగొండ రమాదేవి, తేజావత్ క్రాంతి, సీతా, నాగలక్ష్మి, మీనా తదితరులు పాల్గొన్నారు.

సత్వర పరిష్కారమే ధ్యేయం

మణుగూరురూరల్: రాజీమార్గం ద్వారా కేసుల సత్వర పరిష్కారమే లోక్ అదాలత్ ధ్యేయమని మణుగూరు ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ కోర్ట్ మెజిస్ట్రేట్ కె.సూరిరెడ్డి అన్నారు. శనివారం కోర్ట్ ఆవరణలో జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ సూరిరెడ్డి మాట్లాడుతూ.. రాజీమార్గమే రాజమార్గమని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీ ద్వారా సత్వర పరిష్కారం చేయవచ్చన్నారు. కక్షిదారులు కేసుల పరిష్కారం కోసం రాజీమార్గాన్ని ఎంచుకోవాలన్నారు. లోక్ అదాలత్‌లో మొత్తం 117కేసులను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. 162 పిటి కేసులకు రాజీ కుదిరిందన్నారు. వీటిలో సిసి కేసులకు సంబంధించి రూ.1,52,000లు, పిటి కేసులకు సంబంధించి రూ.1,31,000లు, బ్యాంక్ పీఎల్‌సీ కేసులకు సంబంధించి రూ.31,19,000ల చొప్పున జరిమానా విధించి సెటిల్‌మెంట్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ కౌన్సిల్ సభ్యులు అంకం సర్వేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, లోక్‌అదాలత్ సభ్యురాలు న్యాయవాది సంధ్య, న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది, కోర్ట్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ సూరిరెడ్డి

803 కేసుల పరిష్కారం

భద్రాచలంఅర్బన్: జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా భద్రాచలం జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టుతో పాటు అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టులో శనివారం 803 కేసులు పరిష్కరించినట్లుగా భద్రాచలం ప్రథమశ్రేణి న్యాయమూర్తి శివనాయక్ తెలిపారు. శనివారం భద్రాచలం కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో ఆయన మాట్లాడారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ప్రజలకు ఉచిత న్యాయం, న్యాయ విజ్ఞానం అందించామన్నారు. లోక్ అదాలత్‌తో చిన్న చిన్న తగాదాలను రాజీచేసుకుని స్నేహ పూర్వక వాతావరణంలో ఉండడమే కాకుండా సివిల్ కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. భద్రాచలం కోర్టులో జరిగిన లోక్ అదాలత్‌లో 699 వివిధ కేసులను పరిష్కరించగా, వీటికి సంబంధించి రూ.5,44,450లు జరిమానా విధించినట్లు తెలిపారు. అదే విధంగా 104 బ్యాంక్ పీఎల్‌సీ కేసులలో రూ.60లక్షల 90వేలు జరిమానా విధించి సెటిల్‌మెంట్ చేసినట్లుగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట దేవదానం, కార్యదర్శి పూసల శ్రీనివాస్ చారి, సీనియర్ న్యాయవాదులు, కొడాలి శ్రీనివాసుల, పేరాల వెంకటేశ్వర్లు, ఎంవీ రమణ, సాధనపల్లి సతీష్, తిరుమలరావు, అరుణ శ్రీ పాల్గొన్నారు.



భద్రాచలంఅర్బన్: లోక్ అదాలత్ నిర్వహిస్తున్న భద్రాచలం న్యాయమూర్తి శివనాయక్

గురుకులంలో ఎమ్మెల్యే తనిఖీ



దమ్మపేట గురుకులంలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

దమ్మపేట: మండలంలోని మందలపల్లి గ్రామ శివారులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలపై ఆరా తీశారు. నెలలో రెండో శనివారం సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు గురుకులానికి రాగా.. వారిని పలకరించి, మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు సరైన వసతులు, సౌకర్యాలు అందుతున్నాయా లేదా అనే విషయంపై, విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. వసతుల కల్పన, బోధన తదితర అంశాల్లో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. మంచినీటి సమస్య పరిష్కారానికి విద్యుత్ మోటార్‌ను ఏర్పాటు చేస్తానని అన్నారు. ప్రధాన రహదారి నుంచి గురుకులానికి అనుసంధానంగా సీసీ రోడ్డును మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఉత్తమ ప్రతిభ కనపరుస్తున్న విద్యార్థులను అభినందించి, క్రీడా దుస్తులను అందజేశారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

అన్నపురెడ్డిపల్లి(చంద్రుగొండ): మండలకేంద్రం అన్నపురెడ్డిపల్లిలోని వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిద్దామని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. శనివారం ఆలయాన్ని సందర్శించిన ఆయన.. స్వామి వారి బ్రహ్మోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారులు, గ్రామస్తులతో సమావేశమయ్యారు.

ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ పీవీ రమణ, నాయకులు వనమా గాంధీ, పర్సా వెంకటేశ్వర్లు, లక్ష్మారెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సీఆర్‌పీఎఫ్ సివిక్ యాక్షన్ ప్రోగ్రాం

దుమ్ముగూడెం: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా కిష్టారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని యాలకనగూడ డీ/ఎఫ్ 217 బీఎన్ క్యాంప్‌లో సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం శనివారం నిర్వహించారు. దీనిలో భాగంగా పలు గ్రామాల ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. అలాగే వారికి అవసరమైన వస్తువులు వాటర్ డ్రమ్ములు, దుప్పట్లు, సైకిళ్లు అందజేశారు. అనంతరం ప్రజలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఓ డాక్టర్ మన్దీప్ సింగ్, అసిస్టెంట్ కమాండెట్ అజిత్ కెఆర్ చౌదరి, అసిస్టెంట్ కమాండెంట్ టి.కిరణ్‌కుమార్, సీఆర్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సీఆర్పీఎఫ్ అధికారులు అందజేసిన సైకిళ్లతో గ్రామస్తులు

బహుమతులు అందజేత

అశ్వాపురం: మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ పంచాయతీలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేత, రన్నరప్ జట్లకు శనివారం పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు బహుమతులు అందజేశారు. తుమ్మలచెరువు జట్టుకు మొదటి, వెంకటాపురం జట్టుకు ద్వితీయ, వెంకటాపురం-ఏ జట్టుకు తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, మాజీ ఎంపీటీసీలు తాటి పూజిత, బొర్రా శ్రీను, మాజీ సర్పంచ్ మడకం సాధు, కోరెం రామారావు, తాటి ఈశ్వర్, తాటి వెంకటేశ్వర్లు, సోయం కృష్ణమూర్తి, తాటి నాగేశ్వరరావు, కోండ్రు రాజు పాల్గొన్నారు.

మనుధర్మానికి వ్యతిరేకంగా పోరాడాలి



భద్రాచలంఅర్బన్: మాట్లాడుతున్న ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సీతాలక్ష్మి



దుమ్ముగూడెం: సమావేశంలో మాట్లాడుతున్న మిడియం జయ

భద్రాచలంఅర్బన్: మనువాదం పేరుతో మహిళలను వెనక్కి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఆ ధర్మానికి వ్యతిరేకంగా మహిళలు పోరాడాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సీతాలక్ష్మి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రాజకీయ ఆర్థిక సామాజిక రంగాలలో మహిళలు సాధికారత సాధించాలంటే పోరాటాలే మార్గమని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో ఐక్య పోరాటాల నిర్మించాలని పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు నాదెళ్ల లీలావతి, ఐద్వా పట్టణ నాయకులు ఉస్తెల జ్యోతి,జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి, ఏజే గౌతమి, ఎర్రం శెట్టి పూర్ణిమ, పట్టణ ఐద్వా ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను అరికట్టాలని ఐద్వా మండల కార్యదర్శి మిడియం జయ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని చిన్న నల్లబల్లి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అఖిల భారత మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల పైన జరుగుతున్న అత్యాచారాలు అరికట్టే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పూసం రత్నవల్లి, మిడియం సమ్మక్క, కణితి రాధ, తెల్లం చెల్లమ్మ, అన్నపూర్ణ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.